# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## ఎంపిని కలిసిన పార్టీ ఇన్‌చార్జి రవీందర్‌రెడ్డి



**ప్రజాపక్షం / బాన్సువాడ :** హైదరాబాద్‌లోని జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్‌ను వారి నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవిందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు, అమ్జాద్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంతెన మరమ్మతులు వెంటనే చేపట్టాలి

తడి చెత్తతో కంపోస్టు తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ విఠల్‌నగర్‌లో పర్యటన



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ శుక్రవారం గోదావరిఖనిలోని విఠల్‌నగర్‌లో పర్యటించారు. కాలనీలో పగుళ్లు బారిన వంతెన రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. గౌతమినగర్‌లోని కంపోస్టుయార్డు, డ్రై రీసోర్స్ సెంటర్ పరిశీలించారు. తడి చెత్తతో కంపోస్టు తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం నగరపాలక పారిశుద్ధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించాలన్నారు. సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా డంపింగ్ యార్డుకు రవాణా చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన ఉపకరణాలు, దుస్తులు వెంటనే అందజేయాలన్నారు. సహాయ కమిషనర్ రాయలింగు, ఈఈ రామన్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగభూషణం, సునీల్ రాథోడ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మధుకర్‌లు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

**ప్రజాపక్షం/ చెన్నూర్ టౌన్ :** వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం చెన్నూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి సిబ్బందికి తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలని, సంక్రమణ అసంక్రమణ వ్యాధులను గుర్తించి పరీక్షలు చేయించి మందులను అందజేయాలని, రోజువారీగా రోగుల వివరాలను నమోదు చేయాలని అన్నారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగించాలని, ఆసుపత్రిలో అందించే ప్రత్యేక వైద్య నిపుణుల వివరాలను ఉంచాలని, అన్ని గదులలో శానిటేషన్ శుభ్రత పాటించాలని, ఆసుపత్రి ఆవరణలో చుట్టుప్రక్కల శుభ్రత పాటించాలని ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య కేంద్రాలలో ఉన్న గర్భవతులకు చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం అయ్యే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్‌ను ఉపయోగించుకోవాలని, డి హబ్ ద్వారా 72 రకాల పరీక్షలు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట డాక్టర్ సత్యనారాయణ, పర్యవేక్షకులు జగదీష్, సత్యనారాయణ, సబ్మిట్ అధికారులు వెంకటసాయి, ఇతర సిబ్బంది ఉన్నారు.



## పేదల కోసం నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు

గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని భ్రష్టు పట్టించింది

పేదోడి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/ఎడపల్లి :** గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పి నిర్లక్ష్యం చేసి భ్రష్టు పట్టించ్చిందని అలాంటి అపవాదు రాకూడదనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంకు 3500ఇండ్లను మంజూరు చేసిందని, ప్రతీ పేదవాడికి సొంత ఇళ్లు కల నెరవేరుస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదోడి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనికి గాను ప్రతీ నియోజకవర్గంలో ఏడాదికి 3500ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కంకణం కట్టుకొందని అన్నారు. 400స్క్వేర్ ఫీట్లలో కట్టుకొనే వారికి రూ. 5లక్షలు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా ఇండ్లు లేని నిరుపేదలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఎవరైతే పేదలు గుడిసెలు వేసుకొని ఉన్నారో అధికారులు గుర్తించి అలాంటి వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ విషయంలో అధికారులు ఎలాంటి తప్పులకు పాల్పడ్డ నిర్ధాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హాబూమీ విషయంలో అటు కూలీలకు, ఇటు అధికారులకు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లా రామోహన్, సొసైటీ చైర్మన్లు సత్యనారాయణ, పోలా మల్హారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం, ఎడపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బంజా కామప్ప, ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ అనూష, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, అమనుల్లా, నీరడి రవి కుమార్, బుడ్డ పోశెట్టి, ఏజాజ్, కృష్ణ, శాఖల అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ‘రైతుభరోసా’ లబ్ధిదారుల జాబితా క్షేత్రస్థాయి పరిశీలన



**ప్రజాపక్షం/మామడ :**మామడ మండలంలోని రాయదారి,న్యాలింగంపల్లి గ్రామలలో రాష్ట్ర ప్రభత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా పథకంకు సంబంధించి గ్రామాలలో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపారు.రాయదారి గ్రామంలో వ్యవసాయ భూమిలో రెండు ఇండ్లను నిర్మించకొని వాటికీ రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతున్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా ఏ ఈ ఓ సృజిత మాట్లాడుతూ,గ్రామాలలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందేలా సమగ్ర లబ్దిదారుల జాబితాను తయారు చేయాలన ప్రభుత్వం ఈ నెల 19 వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులకు సంబందించి రైతు భరోసా పథకానికి సంబందించి పంటను సాగు చేస్తున్న భూములను పాదర్శకంగా గుర్తిస్తున్నామని తెలిపారు.సాగుకు యోగ్యం కానీ భూములు,గుట్టలు,వెంచర్లు,చెరువులు,కాలువలు రహదారులు కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని,సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేసి,క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నని ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా,ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదృకత,నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయాధికారి.ఈ సర్వేలో సెక్రెటరీ గీత రాణి,శ్రావ్య,జూనియర్ అసిస్టెంట్ మహేష్,రాజకళ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేపూర్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం / ఆర్మూర్ :**ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చేపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం శక్తి కేంద్రం ఇన్‌చార్జి సతీష్ (బబ్లు) ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ బబ్లు, డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధితులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

## పరేడ్ గ్రౌండ్లో హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:**పోలీస్ వార్షిక స్పోర్ట్ మీట్ సందర్భంగా శుక్రవారం జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వైద్య శిబిరం నిర్వహించారు.స్పోర్ట్ మీట్ ముగింపు రోజు క్రీడాల్లో పాల్గొన్న పోలీసులకు గాయలైతే చికిత్స చేయడానికి గాను వైద్య సిబ్బందిని నియమించగా వారు ఉదయం నుండి సాయంత్రం వరకు మాదేషి శిరీషా తదితరులు విధులు నిర్వర్తించారు.

## ‘సమాచార హక్కుచట్టం’ పరిరక్షణ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ భారత్ లో వివిధ యువకులు సభ్యత్వం తీసుకొని సమాచార హక్కు చట్టం కమిటీలో చేరడం జరిగిందని తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం వల్ల బడుగు బలహీన వర్గాలకు ఆయుధమని చెప్పవచ్చు ఈ చట్టం వల్ల వాస్తవాలను బయటకి తీయవచ్చు అన్నారు.ప్రతి పౌరుడు ఈ చట్టం గురించి తెలుసుకోవాలని అన్నారు.సమాచారమనేది ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు.సమాచారం హక్కు చట్టం వలన పూర్తిగా సమాచారం తెలసుకోవచ్చని అన్నారు.చాలామంది యువకులు ప్రాథమిక సభ్యత్వం తీసుకొని తమ సంఘంలో చేరడంతో అభినందనలు తెలిపారు.అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.నూతన జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వినోద్ కుమార్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ మూసెబ్,వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ,సోఫీ మహమ్మద్ ఇలియాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్,సెక్రెటరీ సయ్యద్ హుజూర్,సోఫీ మహమ్మద్ ఇమ్రాన్,మహమ్మద్ ఆకిఫ్,ఆర్గనైజర్ సెక్రెటరీ అబ్దుల్ రఫూఫ్,జిల్లా సెక్రెటరీ సయ్యద్ హర్షద్ అహ్మద్,నిర్మల్ డివిజన్ బాడీ నిర్మల్ డిబిజన్ ప్రెసిడెంట్ జహీర్ అహ్మద్,డివిజన్ సెక్రెటరీ సూఫీ అబ్దుల్ వహిద్,డివిజన్ ఆర్గనైజ్ సెక్రెటరీ సోఫీ మహమ్మద్ అబ్దుల్ షాకీర్ లను ఎన్నుకున్నారు.

## విజయమిల్క్ డైరీ సందర్శన



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**మండలంలోని సేవలాల్ తాండా గ్రామంలో గల మిల్క్ కలెక్షన్ సె ంటర్‌ను జిల్లా విజయ డెయిరీ మేనేజర్ దాస్రు నాయక్ శుక్రవారం సందర్శించారు.జిల్లాలోని ఈ గారమంలోనే అత్యధికంగా సుమారుగా 4 00 లీటర్ల పాలు వస్తుండడంతో రైతులకు స మయం ఎక్కువ కావడంతో వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుంది.అని మేనేజర్ కు పాడి రైతలు తెలియజేయడం జరిగింది.కావున రెండు మిల్క్ కలెక్షన్ సెంటర్‌లను ఏర్పాటు చే యాలని మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జ రిగింది.ఈ సందర్భంగా మేనేజర్ సానుకూల ంగా స్పందిస్తూ రెండు మిల్క్ కలెక్షన్ సెంటర్‌లనుఏర్పాటుచేయడానికిపైఅధికారులతో మా ట్లాడి తెలియజేస్తాను అని చెప్పడం జరిగి ంది .ఈ కార్యక్రమంలోబిఎంసియుదేగాంఇం చా ర్జ్ గజ్జరంసూపర్వైజర్ ,పాడి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీనృసింహా స్వామిని దర్శించుకున్న శోభారాణి



**జగిత్యాల ప్రతినిధి /ధర్మపురి :** మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బతికేపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి శుక్రవారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొదటగా యమధర్మరాజును దర్శించుకున్న అనంతరం లక్ష్మి నృసింహ స్వామి,వెంకటేశ్వర స్వామి, ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకోగా ఆలయ అర్చకులు గోత్ర నామాధులతో అర్చన చేసి ఆశీర్వాదించారు.సంకష్ట చతుర్ధశిని పురస్కరించుకొని హేరంభ గణపతిని దర్శించుకుని పిదప శివాలయంలో పూజలు చేశారు.ఆలయంలోని ఆశీర్వచన మండపంలో శోభారాణిని వేద బ్రహ్మనోత్తములు స్వామి వారి ప్రసాదం అందించి ఆశీర్వధించారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పిదప తమ ఇలావేల్పు ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, ఆ దేవుడి ఆశీస్సులు మా కుటుంబంపై ఏళ్లవేళలా ఉండాలని శోభారాణి కోరుకున్నారు.ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి కృపా కటాక్షంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తూ మంచి పేరు వచ్చేలా చూడాలని మొక్కుకున్నామని శోభారాణి తెలిపారు.ఆమె వెంట కుటుంబ సభ్యులు, స్వరాజ్యం, అంజలి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి తదితరులున్నారు.

## సామరస్య భావాన్ని పెంపొందించడంకై ‘సమరసత వేదిక’

### సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జనవరి 17 సామాజిక సమరసత వేదిక జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గీత గ్రంథాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు సమరసత క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ రాణి అహల్యాబాయ్ హోల్కర్ త్రి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సామాజిక సమసరసత వేదిక ఆధ్వర్యంలో సమరసత మూర్తుల చిత్రాలతో కూడిన క్యాలెండర్ ను రూపొందించడం జరిగిందన్నారు. సమాజంలోని అన్ని కులాలు, వర్గాల మధ్య సామరస్యాన్ని సాధించడంలో విశేష కృషిచేసిన వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, సావిత్రిబాయి పూలే, సంత్ రవిదాస్ లాంటి సంఘసంస్కర్తల జీవిత చరిత్రను నేటితరం కు అందించి తద్వారా సమాజంలో సమరసత భావాన్ని పెంపొందించడం కోసం సమరసత వేదిక ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుతోట వెంకటరమణారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న, అధ్యక్షులు చిట్ల గంగాధర్, ప్ర ధాన కార్యదర్శి భూమారెడ్డి, కన్వీనర్ సంపూర్ణ చారి, సూ ర్యనారాయణ, పురుషోత్తం మహిపాల్ రెడ్డి, తోగిటి గంగాధర్, శ్రీనివాస్, బెక్కం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

**ప్రజాపక్షం / బాన్సువాడ :**విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ నారాయణ అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని డివిజనల్ విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినియోగదారుల నుండి ఫిర్యాదులను సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడంతోపాటు, సిబ్బంది అనునిత్యం వినియోగదారులకు అందుబాటులో ఉంటు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డిఈ ప్రబాకర్ రావు, ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఉద్యోగులు కిషన్, ఏడిఈ సంజీవ్‌రావు, కనకరాజు, టౌన్, రూరల్ ఏఈలు సంతోష్ కుమార్, లైన్ ఇన్స్‌పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అనిల్ కుమార్, అరవింద్, అవినాష్, ప్రదీఫ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అంతరాయం

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ 33/11 కేవీ సబ్ స్టేషన్ మరియు లక్ష్మీ పూర్ 33/11కెవిసబ్ స్టేషన్ లో మెయింటనెన్స్ దృష్ట్యా కల్లెడ మరియు లక్ష్మీ పూర్ సబ్ స్టేషన్ పరిదులలోని ఎక్సస్ ఫీడర్ లక్ష్మీ పూర్, జాబితాపూర్ ధర్మారం, తిమ్మాపూర్ మరియు కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలో ని, అనంతరాం రోడ్డం, అనం తరాం, కల్లెడ, తక్కళ్ళపల్లి, సంగంపల్లి, సోమనపల్లి, హబ్సిపూర్ మరియు గుట్రాజుపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరాను శనివారం మధ్యాహ్నం 03.30 గంటల నుండి 05 :00 గంటల వరకు నిలిపి వేయబడునని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని జగిత్యాల రూరల్ మండలం పాలస ఎఎఇ బి. సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ట్రాఫిక్ పోలీసులకు బారికేడ్లు అందజేత




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**మెడికవర్ ఆస్పత్రి వారి సౌజన్యంతో ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ కోసం కూడళ్ల వద్ద ఏర్పాటు చేసే బారికేడ్లను శుక్రవారం ట్రాఫిక్ ఏసీపీకి అందజేశారు. జిల్లా పోలీసు కమీషనరేట్‌లోని ట్రాఫిక్ పోలీసులకు 50 బారికేడ్లను ఇవ్వటం జరిగింది. మెడికవర్ అవుట్ పేషెంట్ ప్రాంగణంలో ఆస్పత్రి యాజమాన్యం తరపున ఆస్పత్రి హెడ్ స్వామి ట్రాఫిక్ఎసిపి నారాయణకు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది, మార్కెటింగ్ హెడ్ వినయ్‌కుమార్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నెన్నెల:** మండలంలోని మెట్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన సున్నం లింగయ్యా కు 39,000 రూపాయల సిఎం రిలిఫండ్ చెక్కును శుక్రవారం గుండ్లసొమారం మాజీ ఎంపిటిసి దాగం రమేష్ అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు చెక్కును అందించినట్లు పేర్కొన్నాడు. సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించినందుకు ఎంఎల్ఎకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాడి పవన్ కుమార్, రామాటెంకి భిక్షపతి , గ్రామ పెద్దలు సున్నం కుమార్, జాడి చంద్రయ్య, గ్రామ అద్యక్షులు ఒరేం. రామ్, డిసిసి సభ్యులు లావుద్య రమేష్, జాడి చెందు, దుగుట రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు..

# స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళులు అర్పించిన ఆర్‌డిఒ



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఎర బెల్లి రంగారావు గారు మృతి చెందాగా పెద్దపల్లి ఆర్డివో గంగయ్య గారు వారి ప్రభుత్వ లంచానంగా వారి పార్తీవ దేహానికి జాతీయ జండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి స్వాతంత్ర్య సరయోధుల వారసుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, ఉపాధ్యక్షులు కుర్మ రమేష్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో ఆదే ప్రవీణ్ భూమి కబ్జా

**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి :** భూకబ్జాదారుల నుండి తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని నగరవాసి ఆదే ప్రవీన్ వేడుకున్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన భూమికి సంబంధించిన అన్ని లింక్ డాక్యుమెంట్లున్నాయని కొందరు నకిలీ పట్టాలు సృష్టించి అట్రాసిటీ కేసులు పెడుతామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మున్సిపల్‌లో కొంతమంది అధికారులు అమ్ముడుపోవటంతోనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్ కబ్జా చేశారని, అమర్‌సింగ్ అనే వ్యక్తి వీర్‌రాజ్ పేరిట నకిలీ పట్టా సృష్టించి 2018 లో కబ్జా చేశారని, ఇంజక్షన్ ఆర్డర్ రావటంతో ఇన్ని రోజులు నేను బయట పెట్టలేకపోయానన్నారు. కొందరు కలసి మూటలుగా ఏర్పడి కబ్జాలు చేస్తున్నారని, బిసి కమీషన్ వచ్చినప్పుడు వారికి బిసిఅట్రాసిటీ




పెట్టాలని వినతపత్రం సమర్పించామన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద అడిగితే పత్రాలు కాలిపోయినట్లు ఇస్తున్నారని ఈ విషయమై 2023 లోసిపికి ఫిర్యాదు చేశామన్నారు. కేసు ఉండగానే మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకుని ఇల్లుకు పర్మిషన్ ఇచ్చారన్నారు. వీర్‌రాజ్ ఇప్పుడు బతికి లేడని ఆయన కుమారునితో కలిసి తాను రూరల్ సిఐకు ఫిర్యాదు చేశామని తమకు ఆ భూమితో ఎలాంటి సంబంధం లేదని చెప్పడన్నా రు. కబ్జాదారుల చెర నుండి నా భూమిని నాకు ఇప్పిం చి న్యాయం చేయాలని పత్రికాముఖంగా కోరుతున్నానన్నా రు.

# పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ పెద్దపల్లి ప్రతినిధి:** జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య, తపస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ, ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయంచేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలతో అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. మొదట అరుణశ్రీ కలిసిన సంఘ సభ్యులు కులదైవం మార్కండేయ ప్రతిమను జ్ఞాపికగా అందించి సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి




మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, నమస్కరించి టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేసారు. జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, సలహాదారులు డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందారపు నరేష్ లతో పాటు ప్రాథమిక సభ్యులు ఎనగందుల రాజప్రసాద్, బొమ్మ మమత తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం వేంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశి కళ ముత్యాలు గౌ డ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్




శరణ్య ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి రేకూర్తి హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్,మాజీ జెడ్‌పిటిసి గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని,భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేదవారికి సహా యం చేయడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు వెళ్తుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుసం శ్రీనివాస్, చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే....

**ప్రజాపక్షం/మంథని:** మంథని పట్టణంలోని రాజగృహాలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా ఇంచార్జీ బండారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్, రాజుగౌడ్, కాయితి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, గొబ్బూరి వంశీ, మంథని లక్ష్మణ్, సుల్తాన్ ఆసిఫ్‌ఖాన్, ఇర్ఫాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఫ్లోర్ లీడర్‌ను నిలదీసిన కాలనీవాసులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** నగరంలోని హమాల్‌వాడీ ప్రాంతంలో బీజేపీ నగర పాలకసంస్థ ఫ్లోర్ లీడర్స్ స్రవంతిరెడ్డిని స్థానికులు నిలదీశారు. గత ఐదేళ్లుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త ముందే తమ ఆవేదనను వెలిబుచ్చారు. జిల్లా కేంద్రంలోని 43వ డివిజన్ పరిధిలోని హమాల్‌వాడీ ప్రాంతంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల భూమిపూజ కార్యక్రమానికి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు స్రవంత్‌రెడ్డి, సుధీర్‌లు సతైం హాజరయ్యారు. అంతేగాకుండా స్థానిక సమస్యలు పట్టించుకోవడం లేదని కాలనీవాసులతో పాటు స్థానిక బీజేపీ నాయకులు నిలదీయడం స్థానికంగా కలకలం రేపింది. అదేవిధంగా స్థానిక 35వ డివిజన్ కార్పోరేటర్ ఎర్రం సుధీర్‌ను స్థానికులు గుర్తు పట్టకపోవడం గమనార్హం.

# త్రీ ఫేజ్ విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని 3 ఫేజ్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కొండగట్టు, తాటిపెల్లి, మల్యాల, మద్దుట్ల, రాంపూర్ గ్రామాలలో శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 3ఫేజ్ విద్యుత్ అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మహేంధర్ తెలిపారు. 220 కె.వి జగిత్యాలకు (హైదర్‌పల్లి) కొత్త లైన్ నిర్మాణం చేపడుతున్న పక్షంలో 132 కె.వి సబ్‌స్టేషన్ పూడుర్ , గంగాధరలో ఎల్. సి కారణంగా ఈ రెండు సబ్‌స్టేషన్ల ద్వారా సరఫరా అయ్యే కొడిమ్యాల, మల్యాల పెగడపల్లి మండలాలలో 3ఫేజ్ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, సింగల్ ఫేజ్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని రైతులు వినియోదారులు అంతరాయనికి సహకరించాలని మహేంధర్ తెలిపారు.

**మల్యాల:** మండలంలోని తాటిపెల్లి సబ్ స్టేషన్‌లో 33కేవి పీడర్ మరమ్మత్తులో భాగంగా శనివారం రోజున విద్యుత్ సరఫరా మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని కావున వినియోగదారులు రైతులు సహకరించాలని మల్యాల ఎఇ దయానంద్ తెలిపారు .

# నిర్మాణంలో నాణ్యత లోపించింది!

జర పట్టించుకోండి సార్లూ..



**ప్రజాపక్షం/మల్లాపూర్:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ గ్రామంలోని మల్లన్న ఆలయ ఆవరణలో టిటిడి నిధులతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణంలో నాణ్యత లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని జర పట్టించకోండి సార్లు అంటూ యాదవ సంఘం సభ్యులు వేడుకుంటున్నారు. 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించే కళ్యాణ మండపం ప్రారంభ దశలోనే నాణ్యత లోపించిందని అధికారులకు విన్నవించిన కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . శుక్రవారం సంఘ సభ్యులంతా నిర్మాణం చేపట్టిన స్థలంలో నిరసన వ్యక్తం చేసి పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. పై అధికారులకు విన్నవించిన సంబంధిత డిఇ, ఎఇలు నిర్మాణ పనులను పరిశీలించకుండా, విధుల్లో నిర్లక్ష్యం సరైంది కాదని తక్షణమే పరిశీలించి తమకు న్యాయం చేయాలని యాదవ కులస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# సింగరేణిలో భూసేకరణపై యజమాన్యం దృష్టి

- ఎస్టేట్ జిఎం నలజాల రాధాకృష్ణ



**ప్రజాపక్షం/రామగిరి:** సింగరేణిలో పలు ఓపెన్ కాస్ట్‌ల విస్తీర్ణకు భూసేకరణ చేయడంపై యాజమాన్యం దృష్టిసారించిందని శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ నుండి వచ్చిన ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ తెలిపారు. సెంటినరీ కాలనీ ఆర్జీ3, గోదావరిఖనిలోని ఆర్జీ1 జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు, డి.లలిత్ కుమార్ లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. భూ సేకరణ పై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ3 డివిజన్ ఓసీపీ1 లో 330 హెక్టార్ల అటవీ శాఖ భూమి, ఓసీపీ2లో 88 ఎకరాల పట్టా భూమి ,జీడికే5 వ ఓపెన్ కాస్ట్ లో 103 ఎకరాల భూమికి అవార్డు పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ఆర్.జీ1 సుందిల్లలో 265 ఎకరాల భూమి మైనింగ్ లీజ్ కింద ఉందని, కొందరు వ్యక్తులు వాటిలో పంటలు పండిస్తున్నారని, దీనిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మణుగూరు వీకే ఓపెన్ కాస్ట్ లో 928 హెక్టార్ల భూమి ఫేజ్1 కింద క్లియరెన్స్ వచ్చిందని, ఫేజ్2 కు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.మణుగూరు ఓపెన్ కాస్ట్ కు 58 ఎకరాల అటవీ శాఖ భూమి, 160 హెక్టార్ల పట్టా భూమి, జె.కె ఓపెన్ కాస్ట్ లో 152 నుండి హెక్టార్ల భూమి, గోలేటి ఓపెన్ కాస్ట్ కి 615 హెక్టార్ల భూమి, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కు 200 హెక్టార్ల భూమి, ఆర్.కే ఓసీపీకి ఫేజ్2 లో 365 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం ఉందని తెలిపారు. ఇతర ఓపెన్ కాస్ట్ లకు భూమి అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా సీ అండ్ ఎండీ నునావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ కనేవెన.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ సురేష్, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్,జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల ఉన్నారు.

# ఉద్యోగులకు పదోన్నతి ఉత్తర్వులు అందజేత

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఎస్ఆర్‌పి 3, 3ఎ గని ఉద్యోగులకు 2024 వార్షిక సంవత్సరానికి చెందిన ప్రమోషన్ ఆఫీస్ ఆర్డర్లు గని మేనేజర్ వెంకట్రావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందిన 15 మంది ఉద్యోగులను అభినందించారు. ఉద్యోగోన్నతి పొందడం గొప్ప అనుభూతని అది మరింత బాధ్యతను పెంచుతుందని తెలిపారు. ప్రమోషన్ పొందిన ఉద్యోగులు సింగరేణి సంస్థ పట్ల అంకిత భావంతో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని కోరారు.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

ఎఇసంతోష్ కుమార్



**ప్రజాపక్షం /బాన్సువాడ:** బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలలో విద్యుత్తు మరమ్మతు పనులు శనివారం చేపట్టనున్నట్టు ఏఈ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు అంతరాయం కలగనున్నట్టు, కా వున పట్టణ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపా రు.

**సోన్:**మండలంలోని న్యూ వెల్మల్, బొప్పారం గ్రామాలలో గల 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలో నెలవారి మరమ్మత్తులలో భాగంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల ఇన్చార్జి ఏఈ అనిల్ కుమార్ లైన్మన్ గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 వరకు న్యూవెల్మల్, బొప్పా రం, కూచన్‌పెల్లి సంగంపేట,గ్రామాలలో విద్యుత్ సరఫర్ నిలిపివేయబడుతుందని తెలిపారు.దీనికిగ్రామస్తులుసహకరించాలని కోరా రు.

# రైతు భరోసా క్షేత్రస్థాయి సర్వే..



**ప్రజాపక్షం/తానూర్ :**రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు మండలంలోని తోండాల,గ్రామంలో ఈ నెల 26 నుండి ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఈ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయి సర్వేను అధికారులు నిర్వహించారు .స ర్వే లో అధికారులు రైతుల వివరాలను సేకరించి,అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రాథోడ్ మోహన్ సింగ్,పంచాయతీ కార్యదర్శి రావుల రవికిరణ్,వ్యవసాయ విస్తరణ అధికారి పవణ్,మాజీ పంచాయతీ సభ్యుడు హన్మంత్ అప్పాతో పాటు గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ సూపర్‌వైజర్లకు గైర్హాజరు కౌన్సెలింగ్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:**ఏరియాలోని ఎస్ఆర్‌పి 3, 3ఎ గనిలో అధికారులు శుక్రవారం మైనింగ్ సూపర్వైజర్లకు గైర్హాజరు కౌన్సెలింగ్ నిర్వహించారు. గత వార్షిక సంవత్సరంలో విధులకు 150 మస్టర్ల కన్నా తక్కువ హాజరైన మైనింగ్ సూపర్వైజర్లకు గని మేనేజర్ కార్యాలయంలో గ్రూప్ ఏజెంట్ చిప్ప వెంకటేశ్వర్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్వైజర్ సిబ్బంది తమ వద్ద విధులు నిర్వహించే కార్మికులకు ఆదర్శంగా నిలవాలని, విధులకు సక్రమంగా హాజరవుతూ ఉద్యోగుల చేత మన్ననలను పొందాలని సూచించారు. అనంతరం గని మేనేజర్ వెంకట్రావ్ మాట్లాడుతూ సూపర్వైజర్ స్టాఫ్ గైర్హాజరు కావడం వలన ఓటి లు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంటున్నదని, ఇది సంస్థ పై ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించడం వలన సంస్థ పై వ్యయభారం పడకుండా ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం ద్వారా సింగరేణి సంస్థ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంక్షేమాధికారి ఎస్ సాధన్, గుర్తింపు సంఘం ఎఐటియుసి పిట్ సెక్రెటరీ మురళి చౌదరి పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మడ్డి రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/రామగిరి :** ఐఎన్‌టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మద్ది రాజ్ కుమార్ ను నియమిస్తూ ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆర్ జి త్రీ ఏరియా ఒసిపి 2 లో విధులు నిర్వహిస్తున్న మడ్డి రాజకుమార్ కాం గ్రెస్ పార్టీకి సంబంధించి గత ఎమ్మెల్యే, ఎంపి, ఐఎన్‌టియుసి యూనియన్ ఎన్నికల్లో లో గెలుపున కు కీలక పాత్ర పోషించినందుకు తన సేవలను గుర్తిం చి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్) జ నక్ ప్రసాద్ సహకారంతో ఐఎ న్‌టియుసి సె ంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమితులైనారు. సందర్భంగా మంత్రి దు ద్దిళ్ల శ్రీధర్ బా బుకు, జనక్ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు తప్పకు ండా కాంగ్రెస్ పార్టీకి,ఐఎన్‌టియుసి యూనియన్ కి, కార్మిక వర్గానికి ఎల్లవేళలా సేవ చేస్తానని ,ఈ సందర్భంగా రాజ్ కుమార్ పేర్కొన్నారు.

# పెంచికల్ పేట్‌లో ఉచిత వైద్యశిబిరం

**ప్రజాపక్షం/రామగిరి :**రామగుండం ఆర్జీ2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా వకిల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన కమాన్పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామ ప్రజలకు శనివారం రోజున ఉ. 9 గం.ల నుండి గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు ఆర్జీ2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు జూట్ బ్యాగుల శిక్షణను కూడా ప్రారంభించడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు.కావున పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# బిఆర్ఎస్ హయాంలోనే మండల అభివృద్ధి

మాజీ ఎంఎల్ఎ దుర్గం చిన్నయ్య



**ప్రజాపక్షం/ నెన్నెల:**మండలంలో బిఆర్ఎస్ హయామంలోనే అభివృద్ధి జరిగిందని ప్రస్తుతం కాంగ్రెస్ చేస్తున్న కోట్ల రూపాయల అభివృద్ధి పనులన్నీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసినవేనని బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఎ దుర్గం చిన్నయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ వినోద్ కొత్తగా చేసిందేమి లేదని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. రైతులను నిండా ముంచారని, కాంగ్రెస్ నాయకులు రైస్ మిల్లర్లతో కుమ్మకై ప్రభుత్వానికి సంబంధించిన వరి ధాన్యాల్లో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, దీనిపై అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అ ధ్యక్షు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్‌డు సాగర్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ ఇబ్రహీం, సహకార సంఘం చైర్మన్ మల్లేష్, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రామచందర్, ప్రతాప్ రెడ్డి, ప్రేమ్ సాగర్, మాజీ సర్పంచ్ లు శివ ప్రసాద్, మోహన్, తిరుపతి రెడ్డి, బాపు, మాజీ ఎంపిటిసి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కోసం కౌన్సిలింగ్



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు గారి ఆదేశాల మేరకు రామగుండం3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 175 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 26 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు,యం.రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, డి.పి.ఎం.గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు




**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన మైదం లలితమ్మ శుక్రవారం మరణించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శైలజ దంపతులు వారి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# బిసిటియు వాల్ క్యాలండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**జిల్లా కోర్టు భవనంలోని సునీత కుంచాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి తన ఛాంబర్‌లో బీసీ ఉపాధ్యాయ సంఘం వాల్ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు అందరికి సానిటరీ న్యాప్కిన్స్ అందేలా చూడాలన్నారు. తన వంతు బాధ్యతగా 4 పాఠశాలలో అందిస్తానని మిగతా దాతలు కూడా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవపురం గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, బీసీటియు మహిళా అధ్యక్షురాలు నునుగొండ విజయలక్ష్మీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి నర్సయ్య, గౌరవ సలహాదారులు రమణస్వామి, మాక్లూర్ మండల బీసీటీయు అధ్యక్షులు గంగోనే సంజీవ్, రఘువీర్, శివ పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :**సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది.గాడి లక్ష్మి ,గోడ్డు చిన్న అమ్మాయి తమ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా,షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి.ఇంట్లో నుంచి దట్టమైన పొగలు వస్తుండడంతో స్థానికులు గమనించి వెంటనే తలుపులు పగలగొట్టి నీళ్లతో ఆర్పివేశారు.ఈ ప్రమాదంలో ఇం ట్లోనే కూలర్,టీవీ,ఫ్యాన్,దుస్తులు,నిత్యావసరాలుకాలిబూడిదయ్యా యి.

# వ్యవసాయ యోగ్యంకాని భూములు గుర్తించాలి..

అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతుభరోసా పథకానికి అర్హులను గుర్తించాలని వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు.శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో రైతుభరోసా సర్వే జరుగుతుండగా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ తనిఖీ నిర్వహించారు.వివిధ పథకాల అమలు కోసం కొనసాగుతున్న సర్వేపై ఆరాతీశారు.అనంతరం ఆయన మాట్లాడారు.సర్వే పకడ్బందిగా చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్డీవో వెంకట ఉపెందర్‌రెడ్డి,వ్యవసాయ అధికారి అఫ్జల్‌భేగం,ఉద్యనవన అధికారి లత,ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ రాంచంద్రం,ఆయాశాఖల అధికారులు వెంట ఉన్నారు.

# నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత: ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/ఎడపల్లి:**గుడిసెలు, పూరింట్లో ఉండే నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. రెంజల్ మండల కేంద్రంలో జీపీ భవనానికి శంకు స్థాపన, ఎంపిడిఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. రైతు వేదికలో భూత్, ఇందిరమ్మ సమితి సమావేశం నిర్వహించారు. అదేవిధంగా దండిగుట్టలో పంచాయతీ భవనం ప్రారంభం చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పేదల సొంటింటి కలను తమ ప్రభుత్వం నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో పేదలకు భూమితో పాటు సొంటింటి కలను నెరవేర్చామని గుర్తు చేశారు. అధికారులు ఈ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వినతి



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని కాగజ్ నగర్ పట్టణంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, నూతన ప్రతి క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తున్నామని కానీ తమకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం కాగజ్ నగర్ తాసిల్దార్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు టి. సురేందర్, ఉపాధ్యక్షులు ఎంఎ జమీల్, జనరల్ సెక్రటరీ వి.తిరుమల చారి, జర్నలిస్టులు మధుకర్, శ్రీకాంత్, సంతోష్, శ్రీనివాస్, రాజు, అనిల్, సమీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## షాక్ సర్క్యూట్‌తో కాలి బూడిదైన వస్తువులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**సుల్తానాబాద్ మండలంలోని కనుగుల గ్రామంలోని మారుతి నగర్ లో గూడ వులియమ్మ ఓదెలు ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి ఇంట్లోని వస్తువులు య కాలిపోయి బూడిద అయ్యాయి. ఓదెలు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున కరెంట్ బీడ్ లో ఒక్కసారిగా మంటలు సంభవించడంతో ఇంట్లోని ఫ్రిడ్జ్ పేలి ఫ్యాన్లు, లైట్లు, సుమారు ఎనిమిది క్వింటాళ్ల బియ్యం బట్టలు తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ఓదెలు తన భార్య ఇంట్లో నిదురిస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెల్లరేగి ఇల్లంతా పొగతో కమ్మేసింది. వెంటనే గమనించిన ఓదెలు అతని భార్య ఇంట్లో నుండి బయటికి రావడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ఓదెల డైరెక్టర్ కర్రె కుమారస్వామి ఓదేలు ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వారు వచ్చి పరిశీలించారు. షాక్ సర్క్యూట్ తో ఓదెలు కుటుంబం సుమారు రెండు లక్షల మేర నష్టపోయిందని ప్రభుత్వం ఓదెలు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం కార్యక్రమం శుక్రవారం చేపట్టారు.

ఈ పాఠశాలలో 1998–99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 25 వసంతాల వేడుకలను జరుపుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో ఆనందోత్సాహాల మధ్యసందడి చేశారు. పాఠశాలలో తాము చదువుకున్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు పరిచయం చేసుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వారి ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/దండేపల్లి:**వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మంచిర్యాల ఎంఇఐ కిషోర్ చంద్రారెడ్డి సూచించారు. శుక్రవారం దండేపల్లి మండలం మ్యాదరిపేట గ్రామంలో ఆటో డ్రైవర్లకు స్థానిక ఎస్ఐ ఉదయ్ కిరణ్ తో కలిసి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి క్షేమంగా గమ్యం చేరుకోవాలని, అతి వేగం అనేక ప్రమాదాలకు కారణం అవుతుందని, రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పాల్గొన్నారు.

## నేడు నవోదయలో విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**జవహర్ నవోదయా విద్యాలయంలో 2025 విద్యా సంవత్సరంలో చదివేందుకు గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు శనివారం ఉదయం 11.30 గం.ల నుండి మద్యాహ్నం 1.30 గం.ల వరకు ప్రవేశ పరీక్షనిర్వహించబడుతుందని విద్యాలయం ఇంచార్జీ ప్రిన్సిపాల్ జె.యోహానన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రవేశపరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్లూ, బ్లాక్ బాల్ పెన్నులతో మాత్రమే సమాధానాలు రాయాల్సి ఉంటుందని, జామెట్రీ బాక్స్ డ్రాయింగ్ టూల్స్ హాల్‌లోకి అనుమతించబడవని, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నా రు. పరీక్షకు ఎలాంటి ఆటంకాలు లే కు ం డా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నా రు.

## రైతు భరోసా సర్వేను పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం/తాండూర్ :**రైతు భరోసా పథకం సర్వే ప్రక్రియలో భాగంగా మండలంలోని మాదారం, తాండూర్, రేచిని గ్రామాలలో శుక్రవారం చేపట్టిన సర్వే ప్రక్రియను డిప్యూటి తహసిల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాసులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ అనిల్ కుమార్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు అంజన్ కుమార్, ఎజాజొద్దిన్, పంచాయతీ కార్యదర్శులు దివాకర్, శ్రీనివాస్, సౌందర్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైట్ వాచ్‌మెన్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం / మాక్లూర్:**మాక్లూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలలో నైట్ వాచ్‌మెన్ పోస్టుకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ స్రవంతి తెలిపారు. పదవ తరగతి పాసై 18 నుండి 40 సంవత్సరాలలోపు వయసు కలిగిన మహిళలు, లోకల్ అభ్యర్థులకు మొదట ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. దరఖాస్తులు రెండు రోజుల పాటు 18,19 తేదీల్లో ఆదివారం కూడా స్వీకరించబడతాయన్నారు. అభ్యర్తులు విద్యార్హతల ధృవపత్రాలు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్సు, దరఖాస్తు ఫారానికి జతచేసి మాక్లూర్ కెజిబివి పాఠశాలలో అందించాలని తెలిపారు.

## ఆలయం చోరీలో ఒకరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఆలయంలో చోరి చేసిన ఘటనలో ఒకరికి కోర్టు అధికారులు జైలు శిక్ష విధించారు. ఎడపల్లి మండలం మంగల్పాహాడ్ గ్రామంలోని గంగమ్మ గుడిలో 3.7.2024లో చోరి జరిగింది. ఈ చోరిలో ఆలయంలోని నగదుతో పాటు కొంత బంగారం, వెండిని దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో ఆలయ ఛైర్మన్ గంగారాం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకున్నారు. శుక్రవారం బోధన్ కోర్టులో ఎడపల్లి మండలం మంగల్పాహాడ్ కు చెందిన నింధితుడు జులుపాల రాములును హాజరు పర్చారు. విచారణ అనంతరం జడ్జి సాయిశివ నిందితుడు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.

## రేషన్ కార్డుల క్షేత్రస్థాయి సర్వేను పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం / బాన్సువాడ:** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డుల క్షేత్రస్థాయి సర్వేను శుక్రవారం ఎంపిడివో బషీరుద్దీన్, ఎంపివో సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉన్నవారికి మాత్రమే రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. నూతనంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో వారి వద్దకు వెళ్ళి వివరాలను నమోదు చేయడం జరుగుతుందని, గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామసభలో అభ్యంతరాలను ప్రజలు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, పంచాయతీ సిబ్బంది చాంద్, గ్రామస్తులు ప్రవీణ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై సర్జికల్ బ్లేడ్‌తో దాడి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం యువతిపై సర్జికల్ బ్లేడ్‌త్ దాడి చేసిన ఘటన కలకలం సృష్టించింది.పట్టణంలోని సోఫీనగర్ లో ఉంటున్న సంతోష్ దివ్య అనే యువతి వద్ద కొంత మొత్తం అప్పుగా తీసుకున్నాడు.తీసుకున్న అప్పు తీర్చాలని పలుమార్లు సంతోష్‌ను దివ్య నిలదీసింది.డబ్బులు చెల్లించకపోగా సంతోష్ కోపం పెంచుకున్నాడు.ఈ నేపథ్యంలో దివ్య అప్పు విషయం అడిగేందుకు సోఫీనగర్ లోని సంతోష్ వద్దకు వెళ్లింది.అప్పటికే కోపంతో ఉన్న సంతోష్ డబ్బులు ఇవ్వను అని తెగేసి చెప్పడంతోపాటు తన వద్ద ఉన్న సర్జికల్ బ్లేడ్‌తో దివ్య గొంతుపై ఒక్కసారిగా దాడిచేసాడు.నిందితుడు వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు.దీంతో తీవ్ర రక్తస్రావమైన దివ్యను స్థానికులు గమనించి వెంటనే జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.దివ్యకు దవాఖానలో చికిత్స అందిస్తున్నారు.

